జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 30 మార్చి 2025 8 పేజీలు

2లో

ఉపాధి హామీ పనులలో

మౌలిక సదుపాయాల కల్పన ఒక వరం

- జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరు బాగుంది
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, పని ప్రదేశాల్లో వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన సుస్థిరత అమలు బాగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం తిరుపతి కలెక్టరేట్ లోని విసి హాల్ నందు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 లో అమలు తో సాధించిన ప్రగతి పై 2025-26 సం. ప్రణాళికలపై కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా కలెక్టర్, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి మీడియా ప్రతినిధులతో మిడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, సరాసరి వేతనం, మౌలిక వసతుల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల కల్పన బాగున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాది

2

జిల్లాలో పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగం

అభివృద్ధికి కృషిచేయాలి

అధికారులు క్షేత్రస్థాయి లో పాడి రైతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి : కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లా పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో కలదని, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు బాధ్యతా యుతంగా వారి విధులను నిర్వర్తిం చాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశం మందిరం నందు పశుసంవర్ధక శాఖ అధికారులతో మరియు ఎన్ ఇ సి సి (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతాంగం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమపై ఎక్కువ మంది రైతులు ఆధారపడి ఉన్నారని, అలాంటి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడంలో భాగంగా పశువుల పెంపకం ను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో పశుసంవర్ధక శాఖ ద్వారా విధులను నిర్వర్తించే అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ డాక్టర్ల వారి విధులతో పాటు పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాల న్నారు.పాడి రైతులకు అవసరమైన రుణాల మంజూరుకు బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకర్లతో రుణాల మంజూరు విషయంలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని అలాంటి సమస్యల పరిష్కారానికి బ్యాంకర్ల సమన్వయ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో ఖరీఫ్, రబీ సీజన్ లో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే రైతులకు ఇది ప్రత్యా మ్నాయంగా ఉంటుందన్నారు. పౌల్ట్రీ రంగాన్ని కూడా

2లో

ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజమే...

సీఎం చంద్రబాబు లక్ష్యం

పేదల పక్షపాతి ఎన్టీఆర్ - బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ పాటుపడ్డారు

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ పనిచేస్తోంది: కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి

విశాలాంధ్ర - కుప్పం: ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్ఫూర్తితో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పయనిస్తు న్నారని అన్నారు. 4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొ న్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

2

సోలార్ విద్యుత్తుకు ప్రోత్సాహం

- సోలార్ విద్యుత్ పనులను పరిశీలించిన ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్పిడిసిఎల్) పరిధిలో సోలార్ విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. తిరుపతి సర్కిల్ పరిధిలోని నారావారిపల్లెలో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ఏర్పాటు పనులను సిఎండి సంతోష రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా

2

ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లాలోని ప్రజలందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి వి.హర్ష వర్ధన్ రాజు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏలు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు తదితరులు తెలిపారు. తెలుగు వారు జరుపుకునే ఈ ఉగాది పండుగను మనం తెలుగు సంవత్సరాదిగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటామని, సహృద్భావ వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పచ్చడిని ఆరు రుచుల (తీపి, పులుపు, వగరు, కారం, చేదు, ఉప్పు) సమ్మేళనంతో తయారుచేసే ఈ ప్రసాదం ఎంతో విశిష్టమైనది అని అన్నారు. తెలుగు సంవత్సరాది ప్రారంభం నుండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సిరి సంపదలతో తుల తూగాలని,వారికిఅంతా మంచే జరగాలని వారు ఆకాంక్షించారు.

అభివృద్ధికి కృషిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) అభివృద్ధి చేసేందుకు తద్వారా ఉపాధి అవకాశాలు పెంపునకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో పాడి పరిశ్రమ,పౌల్ట్రీ రంగం అభివృద్ధి కి అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ జెడి ఆరీఫ్, ఎన్ ఇ సి ని చిత్తూరు చైర్మన్ రమేష్ బాబు, బాలాజీ హేచరీస్ డైరెక్టర్ పునీత్, రామకృష్ణ, రాజ మోహన్,సూర్యనారాయణపశుసంవర్ధకశాఖ ఏడీలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పన ఒక వరం

(మొదటి పేజీ తరువాయి) హామీ పథకం పనుల ద్వారా గ్రామాలలో ఉపాధి హామీ పనులు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల ఏర్పాటు ఒక గొప్ప వరం అని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 1.72 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి తద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ మౌలిక సదుపాయాలు, కూలీలకు పని కల్పించడంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4853 చెరువులలో పూడిక తీత, పునరుద్ధరణ పనులు చేపట్టి 450 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.124 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందని తెలిపారు. ఎస్సి/ఎస్టి, సన్న / చిన్నకారు రైతుల పొలాలలో 1064 పంట కుంటలు నిర్మించి రూ.6 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందని, ఫీడరు కాలువలు, పంట కాలువలలో సుమారు 1920 కిలోమీటర్లు పూడిక తీసి తద్వారా 46 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాల రూపంలో చెల్లించడం జరిగిందని అన్నారు. 803 ఎస్సి/ఎస్టి సన్న/ చిన్నకారు రైతుల పొలాల్లో కందకాలు త్రవ్వి రూ. 48 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించామని, 827 మంది రైతుల పొలాల్లో 1211 ఎకరాల పండ్ల తోటల (మామిడి,కొబ్బరి, జామ, సపోట, నిమ్మ, మునగ, రోజా, మల్లెపూలు) పెంపకం కొరకు రూ.2.60 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో అలాగే 71.42 లక్షలు మెటీరియల్ రూపంలో చెల్లించడం జరిగిందని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా 30 కిలోమీటర్లు మొక్కల పెంపకం చేపట్టి 15 లక్షలు వేతనాల మెటీరియల్ రూపంలో చెల్లించామని తెలిపారు. 1500 మంది రైతులకు 20 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, మొత్తంగా అన్ని రకాల పనులకుగాను కూలీలకు వేతనాల రూపంలో రూ. 260 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, గ్రామీణ మౌలిక సదుపాయల కల్పనలో భాగంగా రూ.100 కోట్లు వెచ్చించి గ్రామాలలో సి.సి రోడ్ల నిర్మాణము 209.75 కి.మీ, తారు రోడ్లు - 3.8 కి.మీ, మెటల్ రోడ్లు -2.76 కి.మీ, టూరిసం రోడ్లు -6.24 కి.మీ, వ్యవసాయ గోడౌన్ రోడ్లు 2.01 కి.మీ జిల్లా చరిత్రలో ఇప్పటి వరకు లేని విధంగా పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యతలతో రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అందులో భాగంగా జిల్లాలో పశువులకు నీటి తొట్ల నిర్మాణాలు (క్యాటిల్ ట్రూప్) సుమారు 1600 కు పైగా సుమారు రూ.4.96 కోట్లతో అంచనాలు తయారు చేసి రెండు వారాలలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని వివరించారు. జిల్లాలో సేద్యపు నీటి కుంటలు (ఫాం పాండ్స్) సుమారు 3500 సేద్యపు నీటి కుంటలు సుమారు రూ.30 కోట్లతో నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, పంట కాలువలను పునరుద్ధరించడానికి సుమారు 1860 కిలోమీటర్ల మేరకు రూ.42.40 కోట్లతో కాలువలలో పూడిక తీతకు లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగిందని అన్నారు.

సీఎం చంద్రబాబు లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) కుప్పంలో కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది. బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. కేవలం 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారు. పేదలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా పార్టీని అంటిపెట్టుకుని, చంద్రబాబుకి తోడుగా నిలిచింది కార్యకర్తలే. కష్టాల్లో ఉన్నప్పుడు మాకు మనోధైర్యాన్ని ఇచ్చింది కార్యకర్తలే. గత ఐదేళ్లలో ఎందరో కార్యకర్తలు పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడారు. జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు విడిచారు. కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం. వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతాం. ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించి 28 సంవత్సరాలయ్యింది. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాము. 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి. ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లీనిక్ లు నడుపుతున్నాము. ఈ క్లీనిక్స్ వల్ల ఒక లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాము. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాము. వీటి ద్వారా 20 లక్షలమందికి ప్రయోజనం కలిగింది. ఇందుకోసం రూ. 22.43 కోట్లు ఖర్చయింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో స్కూల్, మహిళా డిగ్రీ కాలేజ్ నిర్వహిస్తున్నాము. అందులో వచ్చిన లాభాలతో చల్లపల్లిలో స్కూలు నిర్వహిస్తున్నాము. విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందించాము. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చాం. కేరళలో వరదలు, హుద్ హుద్, తిత్లీ తుఫాన్, కర్నూలు వరదలు, విజయవాడ వరదల సమయంలో బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. కుప్పంలో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, సిల్క్ దారంతో గాజుల తయారీ, చికెన్ కారీ ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇచ్చాము. త్వరలో బ్యూటీషన్ కోర్సులు, మగ్గం వర్క్ లో ట్రైనింగ్ ఇస్తాము. మహిళలకు ఉపాధి పొందడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పలువురికి ఉపాధి కల్పించాలని నారా భువనేశ్వరి అన్నారు. అంతకుముందు కుప్పంలో సీఎం చంద్రబాబు తెచ్చిన షాహీ గార్మెంట్స్ ను నారా భువనేశ్వరి సందర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డా. సురేష్ బాబు, వి ఎస్ మునిరత్నం, వైద్యం శాంతరామ్, శ్రీనివాసులు, రాజకుమార్, సత్యేంద్ర శేఖర్, బి వి నరేష్, సోము, మంజు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి) ఆయన మాట్లాడుతూ నారావారిపల్లె గ్రామంలో దాదాపు వందశాతం సర్వీసులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు పనులు పూర్తయ్యా యని తెలిపారు. ఇక రంగంపేట, చిన్నరామాపురం, కందులవారిపల్లె పంచాయితీల్లో 2,000 సర్వీసులకు సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే 70 శాతం పనులు పూర్తియ్యాయని, మిగిలిన పనులను పది రోజుల్లోగా పూర్తి చేసి, అన్ని సర్వీసులను చార్జ్ చేస్తామని తెలియజేశారు. కాగా నారావారిపల్లెలో ఆర్డీఎస్ఎస్ పథకం కింద విద్యుత్ లైన్ల ఏర్పాటు, ఇండోర్ సబ్-స్టేషన్ నిర్మాణ పనులను కూడా సిఎండి పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. సురేంద్ర నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చిన్నరెడ్డెప్ప, వి.బాలాజీ, ఎన్. వాసవీలత, సోలార్ ఏజెన్సీల ప్రతినిధులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీక్ష ద స్కూల్లో ముందస్తుగా ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - తిరుపతి : వీక్ష ది స్కూల్ నందు ముందస్తు ఉగాది సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. పిల్లలు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి మన యొక్క సనాత ధర్మాన్ని, సంస్కృతిని, ఋతువులలో మార్పు ను గురించి పిల్లకి చక్కగా డైరెక్టర్ తాతిరెడ్డి విమల వివరించారు. ఈ సంద ర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మనిషి జీవి తంలో సుఖము సంతోషము అనే

మూలాలను ఆధారంగా ఉగాది అని, ఈ ఉగాదిలో వాతావరణంలో మార్పులు మార్పులు ఆధారంగా షడ్ రుచులు మన యొక్క జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తీపి తరచుగా చక్కర లేదా తేనెల బెల్లంతో ముడిపడి ఉంటుంది. తీపు- ఆనందానికి సంకేతం, పులుపు - నేర్పుగా ఉండడానికి, చర్మ సౌందర్యానికి ఉపయోగపడుతుందని, ఉప్పు- ఉత్సాహము జీవిత సారం, శరీర తత్వం గురించి తెలుపుతుందని, చేదు- దుఃఖము, బాధ సాంకేతికంగా తెలిపారు. కారం వేడి, కోపం ఉపయోగిస్తారని, వగరు కొత్త సవాలను ఎదుర్కోవడానికి సంకేతంగా ఉపయో గిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జనరల్ సెక్రటరీ అనగాని రెడ్డెప్ప, శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శనీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలో శనీశ్వరస్వామికి శని వారం ప్రత్యేక పూజలువి నిర్వహిం చారు. శనిగ్రహం కుంభరాశి నుంచి మీనరాశిలోకి ప్రవేశించడతో పాటు ఉత్తరాభాద్ర నక్షత్రంతో కూడినశని వారం, అమావాస్య కావడంతో స్వామి వారికి విశేష అభిషేకాలు చేశారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పలు రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి దంపతులు ఈపూజలకు హాజ రయ్యి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

బాలుకి ఉగాది విశిష్ట పురస్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు,కవి, రచయిత, మిమిక్రీ కళాకారులు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం కి తిరుపతి వే ఫౌండేషన్ సంస్థ నుండి ఆదివారం యూత్ హాస్టల్ లో జరిగే ఉగాది వేడుకలలో విశిష్ట పురస్కారం అందచేయునని ఆహ్వానం అందింది. బాలు సాహిత్యం మరియు కళలలో చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పైడి అంకయ్య తెలిపారు. బాలు పురస్కారానికి ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలియ చేసారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: హైకోర్టు ఆదేశాలమేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని సబ్ జైలును శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ శనివారం సందర్శించారు. ముందుగా సబ్ జైల్లోని వంటశాలను, పరిసర ప్రాంతాలను, స్టోర్ రూమును పరిశీలించారు. తర్వాత ఖైదీలను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ... ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలి అన్నారు. అలాగే బెయిల్ గురించి మరియు ఉచిత న్యాయం, న్యాయ చట్టం...మొదలైన చట్టాలపై అవగాహనా కలిపించారు. మీ పరిసరప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1న చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - చంద్రగిరి : చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 1వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఏప్రిల్ 1న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా ఎస్.ఆర్.పురం మండలం, డి.బి.ఆర్.బైలు (మంగుంట) గ్రామము నందు శ్రీ వినాయక స్వామి దేవస్థానము మరియు దిగువ మంగుంట గ్రామము నందు శ్రీ కృష్ణ భజన మందిరం కలిపి 50 కనికాపురం గ్రామము నందు శ్రీ వినాయక స్వామి దేవస్థానము, శ్రీ ముత్యాలమ్మ దేవతాస్థానము, (ధన కోటి గంగమ్మ) దేవాలయములు కలవు. సదరు దేవాలయములు దేవాదాయశాఖ నందు Section 43 ప్రకారం రిజిస్టర్ చేయదలచినాము. ఇందుకు ఏదైనా అభ్యంతరాలు ఉన్నయెడల సహాయ కమిషనర్, దేవాదాయశాఖ చిత్తూరు వారి కార్యాలయము నందు 15 రోజులు లోపల తెలియజేయగలరు.

ఆలయ కమిటి
దిగువ మంగుంట & డి.బి.ఆర్ బైలు (మంగుంట) & 50 కనికాపురం.

టీడీపీ తిరుగులేని ప్రస్థానానికి 43 వసంతాలు

- ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే మహానాయకుడు ఎన్టీఆర్ సంకల్పంతో జన్మించిన తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయకత్వంలో 43 వసంతాలు పూర్తి చేసుకుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి రామారావుకి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి నివాళులర్పించి, పార్టీ జండా ఎగురవేసి, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల మాట్లాడుతూ నాడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్‌టిఆర్ అమృత హస్తాల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ భారత రాజకీయాలలో పెను సంచలనం సృష్టించిందన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించి అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాల్లో నుండి ప్రగతి - ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్వత్రా కృషి చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం తిరుగులేని ప్రస్థానానికి 43 వసంతాలు వచ్చాయన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు చేయూతని ఇచ్చే దిశగా ఏర్పాటు చేసిన ఈ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో జరిగిన వివిధ గ్రామాలు పట్టణాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేనాటి సతీష్ రెడ్డికి ఆహ్వానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సులూరుపేట లోని బ్రాహ్మణ వీధి లో వెలసి ఉన్న శ్రీ సీతారాముల వారి దేవస్థానం నందు మార్చి నెల 30వ తేదీ 2025 వ సంవత్సరం నుండి ఏప్రిల్ నెల 6వ తేదీ వరకుశ్రీ రామ నవమి వసంతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ శ్రీ రామ నవమి వసంతోత్సవ ములకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వేనాటి సతీష్ రెడ్డికి ఆలయం నిర్మాణ కమిటీ ,మరియు ఉత్సవ కమిటీ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. సీతారా ముల దేవస్థానం కమిటీ కారంచేటి మల్లికార్జున్ శర్మ, బైరిపార్థసా రథిరెడ్డి,పొన్నా కాటయ్య, పాగల రాజారెడ్డి, మల్లి శ్రీనివాసులు, జి.వెంకటేశ్వర్లు,బి.తరుణ్ సాయి రెడ్డి, కె.సావిత్రమ్మ, కె.సుమతి , అకిలి పరిమళ తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ

ఉగాది శుభాకాంక్షలు

- ఎంఎల్ఏ పులి వర్తి నాని



విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను ఎంఎల్ఏ పులి వర్తి నాని తెలిపారు. తెలుగు వారు జరుపుకునే ఈ ఉగాది పండుగను మనం తెలుగు సంవత్సరాదిగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటామని, సహృద్భావ వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పచ్చడిని ఆరు రుచుల (తీపి, పులుపు, వగరు, కారం, చేదు, ఉప్పు) సమ్మేళనంతో తయారుచేసే ఈ ప్రసాదం ఎంతో విశిష్టమైనది అని అన్నారు. తెలుగు సంవత్సరాది ప్రారం భం నుండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సిరి సంపదలతో తుల తూగాలని, వారికి అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు.

ఆత్మగౌరవం కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలోని రైల్వే గేటు నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా సూళ్లూరు పేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈసందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దానిని స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు , స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారం సాధించిందని,దేశ చరిత్రలో ఇప్పటివరకు ఇది ఒక రికార్డ్ అని తెలిపారు.ప్రతి పేదవాడికి కూడు, గూడు,గుడ్డ అవసరమనే నినాదంతో పార్టీని ఏర్పాటు చేసి, వాటిని అందించి ప్రతి ఒక్క పేదవాడి గుండెల్లో సుస్థిర స్థానం స్వర్గ శ్రీ నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసుకున్నారు అని తెలిపారు.అనంతరం విజనరీ లీడర్ గా గుర్తింపు పొందిన మాన్య ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు పార్టీని కష్టకాలంలో అండగా నిలిచి, కార్యకర్తలకు భరోసా కల్పించారని తెలిపారు, మాన్య ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు వలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంత అభివృద్ధి సాధించిందని, రాష్ట్రం విడిపోయాక కూడా అభివృద్ధిలో వెనకడుగు వేయలేదని తెలిపారు, ఆయన విజనరీ తో రూపొందించిన పథకాలు ఈనాడు దేశంలో ఎన్నో అమలవుతున్నాయని తెలిపారు.అలాగే 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రధాన కారణం లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్ర అని తెలిపారు, అలాగే దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కోటి సభ్యత్వాలు చేయించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 43 సంవత్సరాలుగా పార్టీ వెంట నడిచి పార్టీకి ఎల్లప్పుడూ మద్దతు తెలిపే కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. పై కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, సూళ్లూరుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, దొరవారిసత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పచ్చ మాధవ నాయుడు, కిషోర్, అలవల శ్రీనివాసులు, తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేసవి నేపథ్యంలో ఏసీ డీల్స్‌పై ఫ్లిప్‌కార్ట్ నూతన ప్రచారం

విశాలాంధ్ర - తిరుపతి: భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ ప్రచారం రూపొందించినట్టు ఫ్లిప్‌కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు.తెలిపారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు , కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి , చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు.ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ. 26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ. 1,999 నుండి ప్రారంభమ య్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ. 3,999 నుండి ప్రారంభ మయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. "ఫ్లిప్‌కార్ట్ వద్ద , 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' ప్రచారంతో ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ ద్వారా, దేశవ్యాప్తంగా గృహాలకు సరసమైన, విద్యుత్ ఆదా చేసే చల్లదనపు పరిష్కారా లను మరింత అందుబాటులోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు , సౌకర్యవంతమైన చెల్లింపు అవకాశాలతో పాటు, అగ్ర శ్రేణి బ్రాండ్‌ల నుండి వచ్చిన విస్తృత శ్రేణి ఉత్పత్తులు , భారతీయ వినియోగదా రుల మారుతున్న అవసరాలను తీరుస్తూ , విలువ ఆధారిత షాపింగ్ అనుభవాన్ని నిర్ధారి స్తుంది అని 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్‌కు చెందిన ఎన్‌సిడి విష్ణు శ్రీవాత్సవ్ తెలిపారు.

అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రం మైన చిత్తూరు నగరంలో అర్హత ఉన్న పేదవారికి ఇంటి స్థనాలు మంజూరు చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజ్ డిమాండ్ చేశారు. నగరంలో ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం కోసం గతంలో సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశామని, నగరంలో పలువురికి ఇంటి స్థలాలు లేవని అర్జీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నగరంలో పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపీనాథ్ మనీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

పేదలకు అండ తెలుగుదేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: పేద, బడుగు బలహీన వర్గాలకుఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ తెలుగుదేశం అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ఉచ్చూరు వెంకటేశ్వరరెడ్డి శనివారం ప్రకటించారు. 43వ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తిప్పగుంటపాళెం గ్రామంలో టీడీపీ జండా ఎగురవేశారు. గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఆపార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ లోని దేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని ఆయన నిరుపేదలకు ఆదుకునేందుకు చేసిన కృషిని కొనియాడారు కార్యక్రమంలో సీతాపతి, మునస్వామి, చిన్నికృష్ణ, చలపతి, రామకృష్ణప్ప, నియాజ్ అహ్మద్, మహమ్మద్ రఫీ, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు

చిత్తూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు రాజన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో టిడిపి జెండాను ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. సందర్భంగా పేదల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీతోనే రాజకీయ చైతన్యం వచ్చిందని జిల్లా పార్టీ అధ్యక్షులు చిత్తూరు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నగరంలో పలు ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

– జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 2025-2026 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న సులూరుపేట లో ఉన్నటువంటి హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా , సుళ్ళురుపేట లో ఉన్నటువంటి టినిటాట్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు పాల్పడుతున్నారని అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పేరుతో ఉన్నటువంటి ఈ విద్యా సంస్థ నందు సీబీఎస్ఈ ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కూడా అక్రమంగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అడ్మిషన్స్ చేసుకుంటున్నారని వారు అన్నారు. ఐఐటి ,జేఈఈ, నీట్ కోర్సుల పేర్లతో పేద విద్యార్థులను మోసం చేస్తున్నారని వారు మాట్లాడారు. అక్కడ ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులకి అనేకసార్లు విన్నవించుకున్న వారు ఏమాత్రం టైని థాట్స్ హై స్కూల్ పై తగు చర్యలు కూడా తీసుకోవడం లేదని, అక్రమంగా ముందస్తు అడ్మిషన్ల చేస్తూ హైస్కూల్ పేరుతో ఇంటర్మీడియట్ పేరుతో తరగతుల ప్రారంభిస్తున్న టైని థాట్స్ హై స్కూల్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు మాట్లాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఓం రాజు, తిరుపతి నగర నాయకులు సుబ్బు పాల్గొన్నారు.

కొలమాసనపల్లిలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర – పలమనేరు: రూరల్ మండలం, కొలమాసనపల్లిలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ లీడర్లు పెద్ద ఎత్తున పాల్గొని నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించి, భారీ కేక్ ను కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు.నాయకులు మాట్లాడు తూ పార్టీ పెట్టిన ఏడు నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్కె దక్కిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. టిడిపి గెలిచిన తర్వాత ఆంధ్ర ప్రజలకు స్వాతంత్రం వచ్చినట్లు అయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. పలమనేరు నియోజకవర్గం లో అమర్నాథ్ రెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో అమరన్న నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తారని, ఎప్పుడూ ఆయన వెంట మేము తోడుం టామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి వెంకటరత్నం, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ ఎంపీటీసీ మంజుల, మాజీ సర్పంచులు సెల్వరాజు, హేమ సుందరం, మాజీ ఎంపీపీ కుమారి భాస్కర్, షరీఫ్, సెల్వరాజు, తెలుగు యువత నాయకులు వినోద్, వెంకటేష్, సునీల్, దయ తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని జెండా మోసిన ప్రతి కార్యకర్తకి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం నేడు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో జరుపుకుంటున్నారని వాడవాడలా పార్టీ జెండా రెపరెపలాడుతుండటం పండుగ వాతావరణం తలపిస్తుందని తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ చూడ చైర్మన్ కటారి హేమలత మాజీ ఎమ్మెల్సీ దొరబాబు గుడిపాల మండలపార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మేయర్ అముద మాజీ జెడ్పిటిసి సుమతి మురళి నాయకులు బాలాజీ నాయుడు తుమ్మల సాంబశివ నాయుడు పీటర్ అనిల్ కుమార్ చంద్రమోహన్ ఉదయ బాల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ దూరవిద్య విద్యార్థులకు అందుబాటులో హాల్ టికెట్లు

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ దూర విద్యా విభాగం పరీక్షలు ఏప్రిల్ 2 తారీకు నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరగనున్నవి. ఈ సందర్భంగా విద్యార్థుల హాల్ టికెట్ల నూ ఎస్వీయూ దూరవిద్య వెబ్సైట్ ఞఞఞ.ంజబఎశీవ.ఖఎ.అఅ నందు అందుబాటులో ఉన్నవి.ఎస్వీయూ నోడల్ సెంటర్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు వెబ్సైట్ నందు విద్యార్థుల సొంత లాగిన్ ఐడితో డౌన్ లోడ్ చేసుకోవాలినీ,స్టడీ సెంటర్లలో ప్రవేశం పొందిన విద్యార్థులు వారి యొక్క స్టడీ సెంటర్ ఐడితో లాగిన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని దూరవిద్య విభాగం డైరెక్టర్ ఆచార్య ఊకా రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ ప్రసన్న ఊరి గంగమ్మ ఆలయ కుంబాభిషేకానికి

నారా భువనేశ్వరికి ఆహ్వానం

విశాలాంధ్ర – కుప్పం: సోడిగానిపల్లె మేజర్ గ్రామపంచాయతీలోని అలుగుమానిపల్లె గ్రామం నందు జరగబోయే శ్రీ ప్రసన్న ఊరి గంగమ్మ అమ్మవారి కుంబాభిషేక మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని సోడిగానిపల్లె తెదేపా యూనిట్ ఇంచార్జి బాలచంద్ర, పంచాయత్ పార్టీ ప్రెసిడెంట్ పాపన్న , తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ వైద్య విభాగ అధ్యక్షుడు డాక్టర్. ప్రశాంత్ అహ్వానించారు. వీరితో పాటు పంచాయత్ బూత్ ఇంచార్జి తిమ్మప్ప, నారాయణశెట్టి, యూత్ ప్రెసిడెంట్ తిప్పన్న, పార్టీసీనియర్ నాయకులు మునిరత్నం గౌడు, రాధా కృష్ణ,దొరస్వామి, చలపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

చిత్తూరులో టిడిపి , వైసిపి రచ్చ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలో శుక్రవారం అర్ధరాత్రి టిడిపి వైసిపి మధ్య రచ్చ నెలకుంది. టిడిపి పై వైసీపీ కార్యకర్త రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు అన్న ఉద్దేశంతో కొందరు టిడిపి కార్యకర్తలు నగరంలోని కంగారెడ్డిపల్లిలో వైసీపీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో టిడిపి వైసిపి కార్యకర్తల మధ్య గొడవ నెలకొంది. దీంతో టిడిపి వైసిపి చెందిన గాయపడ్డారు. దీంతో గాయపడ్డ వైసిపి కార్యకర్తను చిత్తూరు ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో పలువు టిడిపి కార్యకర్తలు సైతం గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వైసీపీ చిత్తూర్ ఇంచార్జ్ విజయానంద రెడ్డి వైసీపీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయాలని చిత్తూరు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఇతర నేతలు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో వైసీపీ నేతలు అలజడ సృష్టించాలని ఇలాంటి అరాచక సంస్కృతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర – పూతలపట్టు : మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. తర్వాత అక్కడ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి ఎగవ పాలకూరు పోయి ఎన్టీఆర్ విగ్రహమునకు క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డి దొరబాబు చౌదరి పార్టీ నాయకులు చంద్రమోహన్ నాయుడు గణపతి నాయుడు సీత నాయుడు గురుస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో ప్రజలకు అంతా మంచే జరగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – తిరుపతి : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజలందురూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తునున్నట్లు ఆయన చెప్పారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుం టు న్నట్లు ఆయన తెలిపారు. సంప్రదాయబద్ధంగా ప్రతి ఒక్కరూ తెలుగు సంవత్సరాది ఉగాదిని ఘనంగా జరుపు కోవాలని ఆయన కోరారు.

కార్వేటినగరంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగరంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్స వం పురస్కరించుకొని శనివారం గాండ్ల మిట్ట కూడలి వద్ద క్రీస్తు శేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి టిడిపి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏంటి రామారావు అమర్ రహే అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర రైతు కార్య వర్గ కార్యదర్శి ఎం.జనార్దన్ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన ఏకైక వ్యక్తిని పేర్కొన్నారు. ఏపీలో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా మాజీ డిఎల్డిఏ చైర్మన్ తిరుమల నాథ్, మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్, మండల యువత అధ్యక్షుడు మురళి, ఉపాధ్య క్షుడు సోము, టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, కే.సుబ్బారెడ్డి, నటరాజ్, గణేష్ రాజు, సందాని, జగన్నాథం, పరంధాం, దామోదరం, సుబ్రమణ్యం రాజు, అయ్యప్ప మందడి, సురేష్ రాజు, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నమలై పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఎంపీపీచే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగర్ మండలం కొటార్వేడు గ్రామం స్థానిక సర్పంచ్ షీలా రాణి బంధువు వేనిషా అనే యువతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న కార్వేటినగరం ఎంపీపీ ఆర్.లతా బాలాజీ వారి కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయం అందించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎంపీపీ వెంట వైసీపీ నాయకులు పురుషోత్తమరాజు, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ మురగయ్య, లోకనాథం నాయుడు, మాజీ ఎంపిటిసి మురగయ్య, జేమ్స్, రమేష్, బుజ్జి, స్టీఫెన్, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర – చిల్లకూరు: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం చిల్లకూరు గ్రామంలో దర్గా సెంటర్ లో, తిరుపతి పార్లమెంట్ టిడిపి కార్యదర్శి చిల్లకూరు పట్టాభిరెడ్డి ఆధ్వర్యంలో దివంగత మహానేత, ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనని వాళి అర్పించారు , అనంతరం తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరించారు. పేదలకు సంక్షేమ పథకాలు మొట్టమొదటగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అందించిన మహనీయులు స్వర్గీయ ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రెండు రూపాయలకు ప్రతి ఒక్క పేద కుటుంబానికి అందిచన ఘనత యన్టీఆర్ సొంతమని తెలిపారు. ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు సామాజిక భద్రతా ఫింఛన్లు క్రింద ప్రతి ఒక్క వృద్ధుడికి , వితంతువులకు ప్రతి నెల ఒకటో తారీఖున ఠంఛనుగా 4వేల రూపాయలను అందచే స్తున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. మహిళకు ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్ లను ఇవ్వడం ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకం అమలుకు మార్గదర్శకాలను తయారు చేసి అమలు చేయడం కోసం నిపుణులుతో కమిటీ వేసి ఉన్నారని త్వరలోనే అమలు చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగ ప్రధాన కార్యదర్శి కొండా రామచంద్రారెడ్డి, బిసి నాయకులు బెల్లంకొండ రాజేంద్ర, చల్లా క్రిష్ణయ్య తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని రంజన్ తోఫా ను గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గత ఐదు ఏళ్లుగా రంజాన్ తోఫా ను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన ఫిరోజ్ భాయ్ నీ అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ , ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు,ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో పురుడు పోసుకుని ఆరు నెలల్లోనే అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, సీనియర్ నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, ఈశ్వరవాక శివ కోటీశ్వర రెడ్డి, ముడి పల్లి సురేష్ రెడ్డి, ఎజి పల్లి బాల, నాగరాజ నాయుడు, ప్రభాకర్ నాయుడు, ప్రవీణ్ రాయల్, సక్కూరి ధనంజయ రెడ్డి, వినోద్ రెడ్డి, మనోహర్, హరి, గ్యాస్ నాగరాజ నేతృత్వంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా నిలిచిందని, ఓటర్లుగా మిగిలిపోయిన అనేక సామాజిక తరగతులను అధికారానికి చేరువ చేసిందన్నారు. 42 ఏళ్లుగా పసుపు జెండా భుజాన మోస్తున్న కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పెట్టనికోటని నాయకుల కొనియాడారు. ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభిం చింది టీడీపీయే అని పేర్కొన్నారు, ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతమన్నారు, తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ, విజయవాడలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇవన్నీ టీడీపీ హయాంలో పురుడుపోసుకున్నవే గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు తో ఎం ఎల్ ఎ పులి వర్తి నాని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు క్రుషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య సీనియర్ నాయకులు సతీష్, విసిరి పాటి శంఖర్, గురవారెడ్డి, మండే రావు, నాయుడమ్మ, సుబ్రహ్మణ్యం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వందేభారత్ రైలు గూడూరులో స్టాపింగ్ ఇవ్వాలి

- మాజీడిఆర్‌యుసిసి మెంబర్ మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు: వందే భారత్ రైలు ను గూడూరు లో స్టాపింగ్ ఇవ్వాలని మాజీ డి.ఆర్.యు.సి.సి మెంబర్ మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు.డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్, భారత రక్షణ శాఖ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అయిన డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి ని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు ,సౌత్ సెంట్రల్ రైల్వే మాజీ డి.ఆర్.యు.సి సి మెంబెర్ మయూరి శ్యామ్ యాదవ్ కలసి శాలువా , పులమాలతో సత్కరించటం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి గూడూరు మీదుగా తిరుపతి కి పోయే వందేభారత్ రైలు గూడూరు లో స్టాపింగ్ అయ్యే విధంగా చేయాలని సతీష్ రెడ్డి నీ కోరడం జరిగిందన్నారు. గూడూరు రైల్వే జంక్షన్ , గూడూరుకు అతి సమీపంలో శ్రీహరికోట(షార్), శ్రీ సిటీ సెజ్, మేనకూరు సెజ్, ముఖ్యంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి తిరుపతికి సుదూర ప్రాంతాల నుండి గూడూరు రైల్వే స్టేషన్ చేరుకొని రోడ్డు మార్గం ద్వారా భక్తులు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. దానికి స్పందించిన గుండ్రా సతీష్ రెడ్డి వందే భారత్ రైలు గూడూరులో ఆగేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు .

తిరుపతికి దక్కిన గౌరవం ఉగాది పురస్కారాలు

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం శ్రీ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా సాహితీ రంగంలో ప్రతిభ చూపిన వారికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేయడం హర్షదాయకమని, తిరుపతి జిల్లాకు చెందిన శ్రీ కిరణ్ క్రాంత్ చౌదరికి కళారత్న పురస్కారం, రాసాని, కంపల్లి రవిచంద్ర, ఆముదాల మురళిలకు హంస పురస్కారలకు ఎంపిక కావడం తిరుపతి జిల్లా సాహితీ లోకానికి దక్కిన గౌరవమని తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాకం నాగరాజ, మన్నవ గంగాధర ప్రసాద్, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న లు గ్రంధాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ పేరూరు బాలసుబ్రమణ్యం లు సంయుక్తంగా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదవారికి అండా దండా తెలుగుదేశం జెండా

- పుత్తూరు తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు : నగరి నియోజకవర్గ శాసన సభ్యులు గాలి భానుప్రకాష్ గారి ఆదేశానుసారం పుత్తూరు పట్టణ మరియు రూరల్ మండలాల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్వేటినగరం కూడలి నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం పార్టీ జెండా ఎగురవేసి, వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న టీడీపీ నేతలు మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించి వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో వారికి అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశమేనని పేర్కొన్నారు.ఈ కార్యక్ర ˘మంలో పుత్తూరు మున్సిపాలిటీ, రూరల్ మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చిట్టమూరు : పేదల కోసం అనేక పథకాలు మౌలిక సదుపాయాలు తీసుకువచ్చి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కావలి రెడ్డి శివారెడ్డి,కంటేపల్లి వెంకటరమణయ్య (దేవుడు) ,కంటేపల్లి వెంకటయ్య (గిల్లయ్య),అగ్గిబోతు సుబ్రహ్మణ్యం, కామారెడ్డి, బత్తిన రవి,రెట్టగుంట ఆయకట్టు సర్పంచ్ వెంకటేశ్వర్లు,అన్నారు.దేవుడు ఆధ్వర్యంలో 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మిట్ట దళిత వాడ నందు శనివారం ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పార్టీ పథకాన్ని ఎగరవేసి కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కట్ చేసి,సీట్లు పండ్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో పురుడు పోసుకుని ఆరు నెలల్లోనే అధికారం చేపట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని అన్నారు. ప్రగతి, ప్రజాసంక్షేమం కోసం జన్మించిన గొప్ప ప్రజాస్వామిక ఉద్యమం తెలుగుదేశం పార్టీ అని పేదవారి ఆకలి తీరాలని, సామాజిక న్యాయం సిద్ధించాలని స్వర్గీయ అన్నగారు నందమూరి తారకరామారావు గారు రెండురూపాయలకే కిలో బియ్యం అందించి సంక్షేమ పాలనకు నాంది పలికారన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించి, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అక్కున చేర్చుకున్న జననేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. నందమూరి తారక రామారావు ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కంటేపల్లి ప్రకాష్,కంటేపల్లి లక్ష్మమమ్మ, గిరి, ఏడుకొండలు, నాగరాజు మరియు టిడిపిఅభిమానులు,కార్యకర్తలు,టిడిపి యూత్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆత్మ గౌరవం టీడీపీ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : టిడిపి పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశి%శీ% సునీల్ కుమార్ , నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు .అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీల అభివృద్ధి కొరకు ఎన్టీఆర్ టిడిపి పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. టిడిపి పార్టీ ప్రతి కార్యకర్త గర్వపడాలని కార్యకర్తకు ఏదైనా ప్రమాదం జరిగితే వారి ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇదిఏ పార్టీలో లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించడం జరిగిందని త్వరలో మరికొన్ని పథకాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ ,బిల్లు చెంచురామయ్య ,పులిమి శ్రీనివాసులు, శివకుమార్, రహీం ,లీలావతి, మట్టం శ్రావణి, భారతి, తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎం సుధాకర్ నాయుడు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి జననేత నందమూరి తారక రామారావు 1982లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా, ప్రజల గొంతుకగా స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు టీడీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగి, ప్రజల పక్షాన నిలిచిందని కొనియాడారు. నేటికీ బడుగు బలహీన వర్గాల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు రామారావుకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మునెయ్య నాయుడు, కన్నయ్య నాయుడు, కార్తీక్ నాయుడు, భాస్కర్ యాదవ్, ఎడాం వెంకటాచలం, మధు నాయుడు, బాబు, రామనాథం, చింతపూడి భూపయ్య, దాము రెడ్డి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

న్యాయమైన పనులు సకాలంలో పూర్తి చేయండి

పంచాయతీ కార్యదర్శులకు నూతన ఎంపీపీ సూచన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : గ్రామ పంచాయతీల్లో ప్రజలకు అవసరమైన న్యాయమైన పనులు చేయాలని తిరుపతి రూరల్ మండల నూతన ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి సూచించారు. తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించిన రిజల్యూషన్ విషయంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లను అనుసరించుకుని వెళ్లాలని సూచించారు.పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల పట్ల నిశ్పక్షపాతంగా వ్యవహరించి పనిచేసే వారికి జీతాలు పెట్టాలని, గాంధీపురం పంచాయతీ గత మూడు నెలలుగా కార్మికులకు జీతాలు పెట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పంచాయతీ కార్యదర్శుల గ్రేడింగ్ ప్రకారం నియామక ఉత్తర్వులు ఇవ్వాలని,అలా లేకుండా ఎవ్వరిని పడితే వారిని ఇన్‌చార్జిలుగా వేయడం వల్ల సరైన అవగాహన లేకుండా అభివృద్ధి పనులు ఆగిపోయే ప్రమాదముంటుందన్నారు. ప్రతిపక్షం, అధికార పక్షం అన్న తేడాలు చూపించకుండా ప్రజాప్రతినిధులుగా వున్న వారందరికీ ప్రోటోకాల్ విషయంలో ఎక్కడా అవమానం జరుగకుండా జాగ్రత్త పడాలన్నారు. పంచాయతీల్లో వార్డు సభ్యులు నుంచి ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీ వరకు ప్రతి అధికారిక కార్యక్రమాన్ని తెలియపరచి గౌరవించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలం ప్రారంభమైనందున ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యద ర్శులు రాజకీయాలు లేకుండా పనిచేయాలని, తమ, తమ ఎంపీటీసీల సెగ్మెంట్‌ల పరిధి లోని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే సమయంలో తమకు తెలియ పరచాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామచంద్ర, ఈవోపీఆర్‌డీ మాదురిలు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో ప్రయాణికుల సముదాయంలో శనివారం టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆవిష్కరించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రయాణికులు దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎం సుధాకర్ నాయుడు ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలకు సొంత పనులు పై రాకపోకలు కొనసాగిస్తుంటారు. వీరితోపాటు దుకాణాలకు వచ్చు వ్యాపారస్తులు, ఇతర ప్రాంతానికి ప్రయాణమై వెళ్తున్న ప్రయాణికులు, దాహార్తి తీర్చడానికి బస్టాండ్ ప్రాంగణంలోఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్త య్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు, తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, సీనియర్ నాయకుడు మునెయ్య నాయుడు, మధు నాయుడు, కార్తీక్ నాయుడు, భాస్కర్ యాదవ్, ఏడాం వెంకటాచలం, చింతపూడి భూపయ్య, రామనాథం, రొక్కం రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెన్నూరులో టిడిపి జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం టిడిపి పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ పార్టీ ఆవిర్భవించింద అన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు వైపు నడుస్తుందన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు ఒక్కొకటిగా సూపర్ సిక్స్ పథకాలు సిఎం చంద్రబాబు అమలు చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పడాల రత్నయ్య, నీటి సంఘం నాయకులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, గురుప్రసాద్, అల్లూరు కరుణాకర్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, మనోహర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రవీంద్ర రెడ్డి, శ్యామల, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

18వ రోజుకు చేరిన నిరాహార దీక్ష

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, నాయకత్వంలో ఇంటి స్థలాల పోరాట రిలే నిరాహార దీక్ష 18వ రోజుకు చేరుకుంది. గ్రామంలో ఉమ్మడి కుటుంబాలతో జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి.వేరు కాపురంతో ఉండాలంటే ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు, కణమనబేడు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్లో 252, 253, 254 ఉన్న భూమి ఆక్రమణకు గురైంది. గ్రామంలో ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గత మూడు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రిలే నిరాహార దీక్షతో సాధించడానికి సమయం ఇదేనన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. అధికారుల స్పందించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటమునకు పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు అయినదని ఈ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ప్రకాష్ నాయుడు, డాక్టర్ దార అంకయ్య, నల్ల మేకల కమలాకర్ బాబు, భీమవరం ఉదయ్, ఎల్లు గురుమూర్తి, నన్నూరు శ్రీనివాసులు, నన్నూరు వెంకటేశ్వర్లు, అల్లా బక్షు, రఫీ, ఖలీల్, కోటి, సుబ్రమణ్యం రాజు పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తనపల్లి వద్ద చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో శనివారం ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే పులివర్తి నాని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జెండాను ఎగురవేశారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రధాన ప్రాంతీయ పార్టీలలో ఒకటి అని, తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న స్థాపించారని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలోనే పార్టీలోని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కిందని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చరిత్ర అని అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని విప్లవమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దక్కుతుందని అన్నారు.దేశంలోనే తెలుగుదేశం పార్టీ గౌరవాన్ని నిలబెడుతున్న తెలుగు ప్రజలందరికీ ఎమ్మెల్యే పులివర్తి నాని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు అమిలినేని మధు, టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మధు శేఖర్, పేరూరు శ్రీనివాసులు, శ్రీధర్ నాయుడు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు

రంజాన్ పండుగ జరుపుకోవాలి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని అంజుమన్ కమిటీ కార్యాలయం నందు శనివారం రోజున కమిటీ సెక్రటరీ ఇబ్రహీం ఆధ్వర్యంలో సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ పట్టణంలోని ముస్లిం సోదరులు సోమవారం రోజున జరుపుకొను పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరుతున్నామన్నారు రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ఎం ఎస్ పేట లోపల ఈద్గా మైదానం నందు 7:30 గంటలకు పోస్ట్ ఆఫీస్ మసీద్ నుండి ఏడు గంటలకు ఎంఎస్ పేట మసీదు నుండి 8 గంటలకు రాంపల్లి అంజుమన్ మసీదు నందు ఎనిమిది గంటలకు నమాజులు చేసుకోవాలని సూచించడం జరిగింది ప్రతి ఒక్కరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సహకరించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్సి జవుర్ల ఇస్మాయిల్ ఆరిఫ్ మౌలానా వజీరుల్ల తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పంచాయతీ వేలం పాటలు

విశాలాంధ్ర-చంద్రగిరి: సర్కారు వారి పాట తగ్గింపు విషయంలో వేలంలో పాల్గొనే గుత్తేదారులకు ఇంచార్జ్ ఈవో వెంకటరత్నం నాయుడుకు స్వల్ప వాగ్వివాదంతో పంచాయతీ వేలంపాటలు ప్రశాంతంగా జరిగాయి. ప్రధానంగా చంద్రగిరి వారపు సంత సర్కారు వారి పాట 24 లక్షల రూపాయలతో మొదలుకాగా గుత్తేదారులైన కాపు వీధి సునీల్, సాయి చరణ్ పాటలో పాల్గొనగా కాపు వీధి సునీల్ 24,04,000 రూపాయలకు హెచ్చు పాటదారుడుగా నిలిచి వారపు సంత గేటు వసూలను సొంతం చేసుకున్నాడు. ప్రైవేట్ బస్టాండ్ పాటకు గుత్తేదారులుగా గురువారెడ్డి, వెంకటరెడ్డి, రమేష్ బాబులు పాల్గొనగా సర్కారు వారి పాట 7,59,000 వేల రూపాయలతో పాట మొదలు కాగా గుత్తేదారులు ఎవరు ఆసక్తి కనపరచలేదు. జంతు వధశాలకు పోటాపోటీగా వేలంపాట జరిగింది. సర్కారు వేలంపాట 1.20 లక్షలతో ప్రారంభం కాగా దీనికి గౌస్ బాషా, నవీన్ రెడ్డి, గురువారెడ్డి, మహమ్మద్ బాషా లు గుత్తేదారులుగా పాటలో పాల్గొన్నారు. ప్రధానంగా నవీన్ రెడ్డి, గురువారెడ్డి, మహమ్మద్ భాషల మధ్యనే పోటాపోటీగా సాగిన ఈ వేలం చివరగా 2,42,000 హెచ్చు పాటదారుడుగా మహమ్మద్ భాషా జంతువధశాల వేలంపాటను దక్కించుకున్నారు. ప్రైవేట్ బస్టాండ్ వేలంపాటను వెంకటరెడ్డి 7,62,000 రూపాయలకు హెచ్చు పాట దారుడుగా నిలిచి దక్కించుకోవడం జరిగింది. 01.04.25వ తేదీ నుండి 31.03.26వ తేదీ వరకు గుత్తేదారుల గేటు వసూలు చేసుకోవచ్చని వారు పాడిన మొత్తం వారం లోపల ఒకేసారి చెల్లించాలని ఈవో వెంకటరత్నం నాయుడు తెలిపారు.

తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పుదిపట్ల సర్పంచ్ బడి సుధా యాదవ్ ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా బడి సుధా యాదవ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఊపిరిపోసుకున్న టీడీపీ 43వ వసంతంలోకి అడుగుపెట్టిందని,విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీ నేటితో 42 వసంతాలు పూర్తి చేసుకుందని,43వ వసంతంలోకి అడుగుపెట్టిందని చెప్పారు. ఆత్మ గౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగు జాతికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అన్న ఎన్టీఆర్, సిఎం చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే పులివర్తి నాని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.తెలుగుజాతి ఆత్మగౌరవ పతాకంగా రాజకీయ చైతన్యానికి సంకేతంగా టీడీపీ ఆవిర్భవించి 42 ఏళ్లు అయ్యిందని, అన్నగారి ఆశయాల మేరకు అణగారిన వర్గాలకు పసుపు జెండా అండగా నిలిచిందని,బడుగు, బలహీనవర్గాలకు భరోసా ఇవ్వడంతో పాటు మహిళల స్వావలంబనకు చేయూతనందించిన తెలుగుదేశం పార్టీ... సకల రంగాల అభివృద్ధిపైనా టీడీపీ సంతకం చెరగనిదని,దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని లక్షలాది కార్యకర్తల సైన్యమే టీడీపీ బలమని,నందమూరి తారకరాముని ఆశీస్సులు, చంద్రన్న దిశానిర్దేశం, ఎమ్మెల్యే పులివర్తి నాని తెగువతో ప్రజాసంక్షేమమే లక్ష్యం, ప్రగతే ధ్యేయంగా దశాబ్దాలుగా టీడీపీ ప్రయాణం సాగుతోందని బడి సుధా యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న అనంతరం సుమారు 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బడి సుధా యాదవ్ ప్రతి ఒక్కరికీ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆడపడుచులకు అండగా పసుపు జెండా

టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా పసుపు జెండా అని సత్యవేడు టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సత్యవేడులో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శ్రీపతిబాబు, పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు పరమశివం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద జరిగిన టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా రాష్ట్రంలో టిడిపి దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం అన్నారు. నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించిన ఆనతికాలములోనే కాంగ్రెస్సు మట్టి కనిపించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు.టిడిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల కోసం అనేక పథకాలు అమలు జరిగిన విషయాన్ని ప్రస్తావించారు.ఇందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, మహిళలకు ఆస్తిలో సమాన వాటా, మాండలిక వ్యవస్థ, తెలుగు గంగ ప్రాజెక్టు వంటివి ఉన్నట్లు ఆయన వివరించారు. తారక రామారావు స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. అంతకు మునుపు ముఖ్య అతిథులతో కలిసి పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం పార్టీ శ్రేణుల మధ్య కేకను కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి, మాజీ ఎంపీపీ మస్తాన్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు హేమభూషణం, టిడిపి నాయకులు లోకయ్య రెడ్డి, రాధాకృష్ణ, మురళి (కోళ్ల చిన్న) శశిమోహన్ నాయుడు, నారాయణ, గణేష్,కృష్ణ చైతన్య,ప్రభాకర్ రెడ్డి, జక్కులశివానందం, సుబ్రహ్మణ్యం రాజు, మోహన్, కాటయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తడకండ్రిగ బజారులో అనేక సంవత్సరాలుగా వీధి వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద లకు ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి.సుధాకర్ రెడ్డితో కలిసి వీధి వ్యాపారుల సమస్యలపై ఆర్డిఓ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడ కండ్రిగ బజారులో తరతరాలుగా అనేకమంది నిరుపేదల దళితులు వీధి వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారని, గతంలో 2001లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఎంతో కాలంగా వీధి వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తులు వారి జీవనోపాధిని కోల్పోవడంతో అప్పటి అధికారులు వీధి వ్యాపారాలకు ప్రత్యామ్నాయంగా బజారు దక్షిణం వైపు బస్టాండ్ కు ఉత్తరం వైపు ఖాళీ స్థలం కేటాయించడం జరిగినదన్నారు. అయితే శుక్రవారం సాయంత్రం వీధి వ్యాపారుల వద్దకు స్థానిక పోలీసులు, రహదారి అధికారులు వచ్చి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నందున ఐదు రోజులలో అక్కడి నుంచి ఖాళీ చేయాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారని, ఉన్నఫలంగా ఖాళీ చేసి వెళ్ళమంటే వారు జీవనోపాధి కోల్పోయి, వారి జీవనం దుర్భరంగా మారుతుం దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తడబజారు వీధి వ్యాపారులకు వ్యాపార నిమిత్తం తగు ప్రత్యామ్నాయ స్థలం చూపించి వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవా లని, సుప్రీంకోర్టు మార్గ నిర్దేశానుసారం వీధి వ్యాపారుల చట్టం 2014ను అనుసరించి వీధి వ్యాపారులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు గుణ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చెరివి బాలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీరోడ్డులో వెలసిన అంకమ్మ ఆలయం వద్ద శనివారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహ కులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రతి అమావాస్యకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, ఉమేష్‌రావు, క్రాంతికుమార్, డాక్టర్ కపానిధి, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, సావిత్రిబాయి, మాధవ, సాయి, సుశీల, బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు తిరుపతి వెస్ట్ చర్చి వెలుపల మార్చి 25న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్.ప్రవీణ్ పగడాల మృతికి తిరుపతిలోని అన్ని క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, నాయకులు, విశ్వాసులు పాల్గొని ఆయన కుటుంబ సభ్యుల కోసం, ఆయన పరిచర్య కోసం ప్రార్థన చేస్తు, కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. పాస్టర్. అరుల్ అరసు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆయన స్థానాన్ని ఎవరు పూర్తిచేయలేరని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ క్యాండిల్ వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ మృతికి కారణాలు వెంటనే ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. పాస్టర్.ప్రవీణ్ పగడాల మరణ విచారణ త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఉన్న అనుమానాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో ఈస్ట్ పారిష్ పాస్టర్. బెంజిమెన్, వెస్ట్ చర్చి పాస్టర్.జాన్సన్, రిటైర్డ్ ఎవిస్ పి.దేవదానం, పాస్టర్. లాజర్, ఉప సర్పంచి ఉమాపతి, దిలీప్ కుమార్, రాజేష్, అమర్ దేవ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఊరందూరు, గుంట క్రింద పల్లి పంచాయితీ ప్రయాణికుల సౌకర్యార్థం విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో నిర్మించిన బస్ షెల్టర్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు, గుంట క్రింద పల్లి పంచాయితీలలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో బస్ షెల్టర్ నిర్మించారు. నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఊరందూరు, గుంట క్రింద పల్లి పంచాయితీలలోని ప్రజలు ప్రయాణాలు చేయాలంటే బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్‌షెల్టర్ నిర్మాణంకు విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు రావడంతో బస్ షెల్టర్‌ను నిర్మించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ నిర్మాణంకు సహకరించిన విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ వారిని అభినందిస్తూ, విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ వారిని ఆదర్శంగా తీసుకొని, పల్లెల్లో అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాకు ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా సమస్యను పరిష్కరించేందుకు మీ ఎమ్మెల్యేగా ముందుంటానని ప్రజలకు భరోసా కల్పించారు. విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ వారితోపాటు, గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి పైపులకు మరమ్మతులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో గ్యాస్ పైపులు ఏర్పాటుకు యంత్రాల ద్వారా తీసిన గోతిలో త్రాగునీరు పైపులు ధ్వంసం కావడంతో శనివారం బజారు వీధిలో రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఆదేశాలతో ఉప సర్పంచ్ కెవిం రాజా స్పందించి పగిలిపోయిన త్రాగునీటి పైపులను కూలీలతో మరమ్మతులు చేపట్టారు. గ్యాస్ పైప్ లైన్ కాంట్రాక్టర్ తో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. బజారు వీధిలో ఉన్న దుకాణదారులకు నీటి సమస్య తగ్గింది. హోటల్ నిర్వాహకులకు త్రాగునీరు ఏర్పాటు చేయడంతో హోటల్ నిర్వాహకులు వ్యాపారాలు కొనసాగించారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టడంతో మండల కేంద్రంలో రాకపోకలు కొనసాగాయి.

ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణము లోని ఎన్టీఆర్ కాలనీ నందు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన ప్రియతమ నాయకులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అనంతరం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంపల అనసూయమ్మ ప్రమాదవశాత్తు మరణించగా కార్యకర్తల నిధి నుంచి వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, అలాగే ఆల్తురుపాడు పంచాయతీకి చెందిన వేముల సుజాతకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2,67,000 రూపాయల చెక్కులను అందించిన వెంకటగిరి గౌరవ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధరం, తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, యువత, ఐటీడీపీ, మహిళ అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పనపాకంలో బోగస్ సర్టిఫికెట్లు జాతర, బ్లూ మీడియా దిగజారుడు తనానికి నిదర్శనం

విశాలాంధ్ర-చంద్రగిరి: శనివారం వైకాపా మానస పుత్రిక పత్రికలో పనపాకంలో బోగస్ సర్టిఫికెట్లు జాతర పేరుతో వార్త రావడం పై తెదేపా నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది బ్లూ మీడియా దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మిట్లాడుతూ బ్లూ మీడియా ఎవరో ఒక తెదేపా నాయకుడు పై తరచూ బురదజల్లి అసత్య నిరాధారమైన వార్తలు రాయడం సమంజసం కాదని హితవు పలికారు. ఈ 10 నెలల కాలంలో ఎవరో ఒక టిడిపి నాయకుడిని టార్గెట్ గా చేసుకొని అసత్య కథనాలు ప్రచురిస్తుండటం ఆ బ్లూ మీడియా చేష్టలు పరాకాష్టకం చేరాయని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వంలోనే అనేక బోగస్ సర్టిఫికెట్లతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పింఛన్ పొందుతున్నారని ఆ పార్టీ మద్దతుదారులైన ముంగిలిపట్టు సర్పంచ్ భార్య, భర్త వికలాంగుల పెన్షన్ పొందుతుండటం దీనికి ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముడిపల్లి సురేష్ రెడ్డి, ఎజి పల్లి బాల, సక్కురి ధనుంజయ రెడ్డి, దొమ్మలపాటి సతీష్, హరి, విసురుపాటి శంకర్, మంగాపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై డ్రోన్ కన్ను

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిత్తూరు జిల్లా, కార్వేటినగరం నందు రోడ్డుకి అంతరాయం కలిగించిన, లేక ట్రాఫిక్ ఉల్లంఘించిన వారికి డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి ఈ - చలానా, కేసులు పెట్టి కోర్ట్ కి తీసుకెళడం జరుగుతుందని, అదేవిధంగా నాటు సారా స్థావరాలు, బాలికల పై ఎవరైనా అసభ్యంగా నడుచుకొన్నా, పేకాట స్థావరాల ను కూడా డ్రోన్ ద్వారా గుర్తించి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. శనివారం కార్వేటినగరం గండ్ల మిట్ట కూడలి వద్ద డిఎస్పి సయ్యద్ మహ్మద్ అజీజ్ డ్రోన్ కెమెరా ను పైకి పంపించి కార్వేటినగరం ను పరిశీలించరు. అదేవిధంగా మహిళల భద్రత, సైబర్ భద్రత గురించి తెలియపరిచి, వారి యొక్క బాగోగులు భద్రత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ హనుమంతప్ప, ఎస్ఐ రాజ కుమార్, పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి యువనేత, మాజీ కౌన్సిలర్

నాగమల్లి దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టిడిపి యువనేత, 23వ వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ పట్టణ యువత అధ్యక్షులు నాగమల్లి దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు,మిత్రులు, శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మొదటిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేయగా, కేక్‌ను నాగమల్లి దుర్గాప్రసాద్‌కు తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాగమల్లి దుర్గప్రసాద్ పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఇలానే పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, శ్రీస్వామి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. నాగమల్లి దుర్గాప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో టిడిపి యువ నేతలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. అలాగే పట్టణంలోని ఏరియా హాస్పిటల్లలోని రోగులకు పాలు, పండ్లు పంచిపెట్టారు. నాగమల్లి దుర్గాప్రసాద్ జన్మదినం వేడుకలలో భారీగా యువత, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నాగమల్లి దుర్గప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

చిట్టత్తూరు గ్రామ పంచాయతిలో...

ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం, చిట్టత్తూరు గ్రామపంచాయతీ నందు తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ శ్రేణులు ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ, పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలూరు వేణు రెడ్డి, ప్రతాప్, మురళి రెడ్డి, బాబు రెడ్డి, బాలాజీ రెడ్డి, సుందరయ్య, కాబల్ నాభా రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

భావితరాలపై ప్లాస్టిక్ ముప్పు

- తిరుపతిలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : యాంటీ ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్‌లో "ప్లాస్టిక్ మహమ్మారిని పారద్రోలి, భావితరాలను కాపాడుకుందాం" అనే అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా వ్యాపారస్తులు, విద్యార్థులు, నగర ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్. గురునాథ నాయుడు, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ముఖ్య అతిథులుగా హాజరై, ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, భావితరాల భద్రత గురించి ప్రాముఖ్యత వివరించారు. ప్లాస్టిక్ మానవ ఆరోగ్యానికి , పర్యావరణానికి తీవ్ర ప్రమాదకారిగా మారిందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. సూక్ష్మ ప్లాస్టిక్ కారణంగా గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతు న్నాయని, అలాగే పిల్లల్లో ఆటిజం, పెద్దల్లో మతిమరుపుకు ఇది దారితీస్తోందని వివరించారు. ఇంగ్లాండ్‌లోని లీడ్స్ యూనివర్సిటీ (2024) పరిశోధన ప్రకారం, ప్రతి సంవత్సరం 93 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల్లో 58 లక్షల టన్నులు కాల్చివేయబడతాయనే, మిగిలిన 35 లక్షల టన్నులు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నాయని తెలిపారు. దీని ప్రభావంతో భూగర్భ జలాలు మరియు నేల విషతుల్యమ వుతున్నాయని హెచ్చరించారు. ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా స్టీల్ డబ్బాల్లో ఆహారం భద్రపరచుకోవడం, వెదురు లేదా కాగితంతో తయారైన వస్తువులను ఉపయోగించడం, ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా స్టెయిన్లెస్ స్టీల్ బాటిళ్లు వాడాలని సూచించారు. తిరుపతిని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అవగాహన కార్యక్రమం ముగిసిన తర్వాత, తిరుపతి జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్‌ను కలుసుకుని, వారికి సత్కారం చేయడంతో పాటు క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ యాంటీ ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కృష్ణమూర్తి, యాంటీ ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ ఫౌండర్ సర్దార్ శివకుమార్, కమిటీ సభ్యులు లలిత్, మహేంద్ర, మణిదీప్, హేమావతి, మెప్మా సీఎంఎం కృష్ణవేణి, సోమశేఖర్, మెప్మా సీఈఓలు, ఆర్పీలు, వీధి వ్యాపారులు సహా 300 మందికి పైగా హాజరయ్యారు.

ముఖ్యమంత్రి సహాయనిధి

పేద ప్రజలకు వరం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 11 మంది లబ్ధిదారులకు రూ. 19,69,814 విలువైన సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొజ్జల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన తమకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని ఉపోద్ఘాటించారు. పేదలకు కార్పొరేట్‌స్థాయిలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆనారోగ్యానికి గురైన ప్రతి పేదవాడికి ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయమన్నారు. లబ్దిదారులు సి.శ్రీనివాసులు-రూ. 27,895, జి.సుబ్రమణ్యం-రూ. 30, 166, జి.బాబు నాయుడు-రూ. 48,415, సి.అమృతవల్లి-రూ. 2,25, 725, సి.సుదర్శన్-రూ. 3,04,693, టి.నీలమ్మ-రూ. 57,904, టి.మునెయ్య ఆచారి-రూ. 38,500, వి.సుబ్బలక్ష్మి-రూ. 51,311, ఆర్.భారతి-రూ. 45,205, వి.కీర్తన-రూ. 40,000, ఎం.తేజ్‌కీర్తి-రూ. 11, 00,000, మొత్తం 19,69,814 రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు.

అన్నమయ్య పద సంపదను భావితరాలకు అందించాలి : ఆచార్య గోవిందరాజు

- ముగిసిన సాహితీ సదస్సులు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులు తెలుగు పద సాహిత్యానికి ఆద్యుడని, ఆయన పద సంపదను భావితరాలకు అందించాలని ఎస్వీ ప్రాచ్య పరిశోధనా సంస్థ విశ్రాంత ఆచార్యులు ఆచార్య గోవిందరాజు పేర్కొన్నారు. అన్నమయ్య 522వ వర్ధంతి మహోత్సవాలు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య గోవిందరాజు " తాళ్లపాక కవులు - వివిధ సేవలు " అనే అంశంపై అంశంపై ఉపన్యసిస్తూ, ఆనాటి రాజకీయ కాలమాన పరిస్థితుల కారణంగా ప్రజల్లో అడుగంటిన భక్తిభావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీ వేంకటేశ్వరస్వామివారిని కేంద్రంగా చేసుకుని తాళ్లపాక కవులు సంకీర్తనలు రచించి వ్యాప్తి చేశారన్నారు. ఇందులో తాళ్లపాక అన్నమయ్య, ఆయన సతీమణి తాళ్లపాక తిమ్మక్క, కుమారులు, మనవళ్లు సాహిత్యంలో చేసిన కృషిని వివరించారు. తిరుపతి ఎస్వీ ఓరియంటల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. హేమంతకుమార్ "అన్నమయ్య సంకీర్తనలలో తాత్విక చింతన " అనే అంశంపై ఉపన్యసిస్తూ, వైరాగ్యం, విరక్తి, కోర్కెలు లేక పోవడం వంటి వాటిని ప్రబోధిస్తూ, ప్రజలను ఆధ్యాత్మికత, మోక్ష మార్గంలో నడేపేందుకు అన్నమయ్య సంకీర్తనను రచించినట్లు తెలిపారు. వేదాంతాన్ని భక్తి అనే రసగుళిక ద్వారా సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడు అన్నమయ్య అన్నారు. నామ సంకీర్తన, నామ జపంతో జాతి, కుల, మతాలకతీతంగా భగవంతుని చేరవచ్చని తెలిపారు. శ్రీవారిని సంకీర్తన ద్వారా సామాన్యులకు చేరువ చేసేందుకు అన్నమయ్య కృషి చేసినట్లు వివరించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాహితీవేత్త శ్రీ శంకరరావు " అన్నమయ్య పద సాహిత్యం - పరిష్కర్తల కృషి " అనే అంశంపై అంశంపై ఉపన్యసిస్తూ, 500 ఏళ్ల క్రితం నాటి అన్నమయ్య సాహిత్యంలో నాటి వైభవాన్ని, సామాజిక జీవనాన్ని అద్భుతంగా వర్ణించారని ఆయన తెలిపారు. అన్నమయ్య నవ్య సంకీర్తనలను సేకరించి "తాళ్ళపాక సంకీర్తనలు- పరిశోధనలు - కొత్తగా వెలుగు చూస్తున్న తాళ్ళపాక కవుల పద సాహిత్యం" ను గ్రంథంగా రూపొందించినట్లు చెప్పారు. ఈయన కీర్తనల్లో భాష, సాహి త్యం, కళలు తదితర అన్ని అంశాల్లో ఉన్నత స్థాయి కనిపిస్తుందన్నారు. భక్తజనానికి వీనులవిందుగా శ్రీ వేంకటేశ్వరుని నామంతో కీర్తనలు రచించి అన్నమయ్య ప్రాచుర్యంలోకి వచ్చారని తెలిపారు. అన్నమయ్య కీర్తనలను పరిష్కరించడంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్ళ పల్లి అనంత కృష్ణ శర్మ వంటి మహానుభావులు చేసిన కృషిని వివరించారు. సాయంత్రం 6 నుండి 8.30 గంటల వరకు తిరుపతికి చెందిన నాగేశ్వర నాయుడు బృందం సంగీత సభ, రాజమండ్రికి చెందిన విజయలక్ష్మీ బృందం హరికథ గానం చేయను న్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు, ఇతర అధికారులు, కళాకారులు, పురప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే

ప్రజాదర్బార్ లక్ష్యం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు త్వరలో వార్డుబాటను ప్రారంభిచనున్నట్లు ఆయన ప్రకటించారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తన కార్యాలయంలో ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజాదర్బార్ లో మొత్తం 76 వినతులు రాగా మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి 33 వినతి పత్రాలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 14 వినతి పత్రాలు అందాయి. టిటిడి, దేవాదాయశాఖకు సంబంధించి 8 మంది ఎమ్మెల్యేకు వినతులు ఇచ్చారు. పోలీసు శాఖకు సంబంధించి మూడు, నీటిపారుదల శాఖకు సంబంధించి ఒక వినతి వచ్చాయి. మిగిలిన 17 వినతులు సాధారణ సమస్యలకు సంబంధించి రాగా వీటిలో కొన్నింటిని ఫోన్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణం పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిస్కారించడానికి ప్రజాదర్బార్ తోపాటు జనవాణి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ను ఇకపై ప్రతి శనివారం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. కాగా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతోపాటు పరిష్కారం కోసం త్వరలో వార్డుబాట నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహశిల్దార్ రామచంద్రయ్య, ఎస్పిడిఎల్ ఏడి రామాంజనేయులు, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరసింహా, ఎన్డీఏ నాయకులు తమ్మినేని వెంకటేశ్వర రావు, రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, బాబ్జి, కీర్తన, బాలిశెట్టి కిషోర్, కెఎంకె లోకేష్, హరిశంకర్, మునస్వామి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, జీవకోన సుధా, రాజేష్ ఆచ్చారి, ఆముదాల వెంకటేశ్, లక్ష్మీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్

విశాలాంధ్ర-సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి చీఫ్ ఇంజనీర్ జానకిరాం శనివారం శ్రీసిటీని సందర్శించారు. ట్రాన్స్కో ఎస్సీ కరుణాకర్తో కలిసి ఆయన శ్రీసిటీని సందర్శించడం జరిగింది. విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి,మెరుగైన సరఫరా అందించాలన్న శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమల అసోసియేషన్ ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్కు చేసిన అభ్యర్థన మేరకు సీఈ విచ్చేశారు. శ్రీసిటీలోని కొన్ని పరిశ్రమలలో విద్యుత్ సరఫరా,ఇతర సమస్యలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్లు,విద్యుత్ లైన్లను తనిఖీ చేశారు. అనంతరం ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇతర విద్యుత్ అధికారులతో సమావేశమై, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు,ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో నాగలాపురం ఏడి రమేష్,శ్రీసిటీ ఏఈ శ్రీనివాసులు ఉన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
ఆఫీస్ క్లర్క్ కావలెను
విశాలాంధ్ర దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు ఆఫీస్ క్లర్క్ కావలెను.
- కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి, MS OFFICE, EXCEL తప్పని సరి
- డిగ్రీ పాసై ఉండాలి
- అడ్వర్టైజ్‌మెంట్, సర్క్యులేషన్ విభాగాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిషన్ మేనేజర్, విశాలాంధ్ర - తిరుపతి: 9490952129